DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, నవంబర్ 26, 2025



## భద్రాద్రి రామాలయంలో
# భారీ కుంభకోణం

- భక్తుల విశ్వాసంతో బట్టల వ్యాపారం
- ఎస్పీఎఫ్ తనిఖీల్లో బయటపడిన వస్త్రాల మాయం
- బయట వస్త్రాలను తెచ్చి, దేవస్థానం దుకాణంలో విక్రయం
- చక్కెర పొంగలి తర్వాత... ఇప్పుడు వస్త్రాల అక్రమం
- పూర్తి విచారణ జరిపిస్తాం
- దేవస్థానం ఈవో దామోదర్‌రావు

8లో



# అన్నదాత అరిగోస

- రైతులకు మొదలైన కష్టాలు
- తుఫాను ప్రకటనతో ఆందోళన
- వరి కోతలకు పంట పొలాలు సిద్ధం
- వరి కోత మిషన్ల కొరతతో సతమతం
- ధాన్యం ఆరబట్టేందుకు అర్వ కష్టాలు
- పడిపోయిన వరి ధాన్యం దిగుబడి
- శ్రమకు తగ్గ ఫలితం లేదంటున్న రైతన్నలు

2లో

ములుగు జిల్లాలో అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం, మారేడు కొండ చెరువులతోపాటు కుంటలు, మోటారు బావులు కింద సాగు చేసిన వరి పొలాలు చేతికొచ్చాయి. అయితే గత నాలుగు రోజుల నుండి వాతావరణం మార్పు జరగడం వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు చేస్తుడ డంతో రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కోతకు వచ్చిన వారిపైరు కోద్దామంటే వరి కోత మిషన్లు కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఒకేసారి పంట పొలాలు కోతలకు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా వరి కోత మిషన్ల కొరత ఉన్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లాలో మాత్రం ప్రధాన నీటి వనరులైన రామప్ప, లక్నవరం, మారేడు గుండా, మల్లూరు జలాశయాల కింద వేలాది ఎకరాల వారిపై కోతలకు సిద్ధంగా ఉన్నాయి.

**డీడీ 9 వార్త, ములుగు బ్యూరో**

## బాగున్నారా... ఏం చదువుతున్నారు

- విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి
- విద్యార్థుల బాగోగులు తెలుసుకున్న కలెక్టర్ రాహుల్ శర్మ
- 7వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి
- మొగుళ్లపల్లిలోని ఇసిపేట ప్రాథమికోన్నత పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్

7లో





## రోడ్లతో నరకం

- శంఖుస్థాపన చేసి నాలుగు నెలలు జాడలేని రోడ్డు పనులు
- మారిపోతున్న ప్రభుత్వాలు ఏ మార్పులేని రహదారులు
- అభివృద్ధికి నోచుకోని ఏజెన్సీ అధికారుల నెగ్లిజెన్సీ
- అట్టహాసంగా శంఖుస్థాపన అభివృద్ధిపై మాత్రం లేదు ఆలోచన
- మూడు దశాబ్దాల కల నెరవేరేది ఎలా?
- ఘనంగా ప్రారంభోత్సవాలు రోడ్ల నిర్మాణాలకు దొరకని ముహూర్తాలు
- పథకాలన్నీ పథక రచనలో భాగమే ఆచరణలో కాదు
- అభివృద్ధి పనులలో ఆటంకాలు గ్రామ ప్రగతికి అవరోధాలు

9లో

## పంటలు పోతున్నాయి.. చావమంటారా

- మిర్చి తోటలపై దుమ్ము పారుతోంది
- తోటల ఎదుగుదల ఆగిపోయింది
- వేలకు వేలు పెట్టుబడులు పెట్టాం
- టిజి ఎండిసి పివో ముందు రైతుల ఆవేదన

7లో





# అన్నదాత అరిగోస



- రైతులకు మొదలైన కష్టాలు
- తుఫాను ప్రకటనతో ఆందోళన
- వరి కోతలకు పంట పొలాలు సిద్ధం
- వరి కోత మిషన్ల కొరతతో సతమతం
- ధాన్యం ఆరబట్టెందుకు అర్వ కష్టాలు
- పడిపోయిన వరి ధాన్యం దిగుబడి
- శ్రమకు తగ్గ ఫలితం లేదంటున్న రైతన్నలు




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలో అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం, మారేడు కొండ చెరువులతోపాటు కుంటలు, మోటారు బావులు కింద సాగు చేసిన వరి పొలాలు చేతికొచ్చాయి. అయితే గత నాలుగు రోజుల నుండి వాతావరణం మార్పు జరగడం వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు చేస్తుడడంతో రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కోతకు వచ్చిన వారిపైరు కోద్దామంటే వరి కోత మిషన్లు కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఒకేసారి పంట పొలాలు కోతలకు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా వరి కోత మిషన్ల కొరత ఉన్నట్లు తెలుస్తుంది. ములుగు జిల్లాలో మాత్రం ప్రధాన నీటి వనరులైన రామప్ప, లక్నవరం, మారేడు గుండా, మల్లూరు జలాశయాల కింద వేలాది ఎకరాల వారిపై కోతలకు సిద్ధంగా ఉన్నాయి.

## కోత మిషన్ల కోసం ఎదురు చూపులు

చేతికొచ్చిన పంటను నూర్పిడి చేద్దామంటే కోత మిషన్లు లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కోత మిషన్ల కొరత కారణంగా వరి పొలాలు తారిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు పోసిన వరి పొలాల వరి ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి హరిగోశపడుతున్నారు. ఎండలు సరిగా రాక పోవడంతో దాన్యము ఆరక పోవడం, తుఫాను వస్తుందని కారణంగా ప్రతిరోజు సాయంత్రం ధాన్యం రాసులుగా చేయడం ఉదయాన ధాన్యం రాశులను నేర్పడం శ్రమతో కూడుకున్న పనిగా ఉంది. ప్రతిరోజు ధాన్యం ఆరబెట్టడంలో కుటుంబ సభ్యులందరూ నిమగ్నం కావడం, ఇది లేని పరిస్థితిలో కొంతమంది కూలీలను పెట్టే ఆర్థికంగా నష్టపోతున్నారు.

## కోత మిషన్ల కొరత కారణంగా రైతులపై ఆర్థిక భారం

కొన్నిచోట్ల వరి పొలాలు నేలతడారకపోవడంతో బురదగా ఉండడం కారణంగా వినియోగిస్తున్నారు. టైర్ల మిషన్ గంటకు రూ.2200 నుంచి 3000 వరకు ఉండగా, షైన్ మిషన్ రూ.3000 నుండి 3500 వరకు ఒక గంటకు తీసుకుంటున్నారు. విదిలేని పరిస్థితిలో ఆర్థికంగా నష్టపోయిన మంచిదే అనుకుని పంటను కాపాడుకునేందుకు రైతులు అధిక ధరలు వేచించి మిషన్లతో కోస్తున్నారు. మిషన్ యజమానులు రైతులకు సీరియల్ ఇస్తుండడంతో కోత మిషన్ల కొరకు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు.







# మహిళల అభ్యున్నతే... ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం......**
- **తాడ్వాయి మండలం లోని వివిధ గ్రామాలలోఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.......**

**తాడ్వాయి ( నవంబర్ 25 డిడి 9 వార్త) :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర మహిళల కోసం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ , మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ సూచనల మేరకు తాడ్వాయి గ్రామ పంచాయితి పరిధిలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళా సంఘాల సోదరీమణులకు చీరెలు అందజేసిన తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర. అదేవిదంగా ఊరట్టం గ్రామ పంచాయితి పరిధిలోని జంపంగవాయి (కొత్తూరు ) గ్రామంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జాలిగపు జంపన్న గారి , వివోఏ పోలెబోయిన సరస్వతి వివోవిబీ లీడర్స్ , కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆద్వర్యంలో మహిళా సంఘాల సోదరీమణులకు చీరెలు పంపిణీ చేశారు. ఎంతో మంది పేద బడుగు బలహీనవర్గాలకు తోడుగా నిలుస్తూ , ప్రతి ఒక్క ఆడబిడ్డకు సొంత ఇంటి ఆడబిడ్డల చీరె సారేలు పంచి ప్రతి ఒక్కరి కండ్లలో ఆనందం నింపుతున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారికి , మన ప్రియతమ నాయకురాలు మంత్రి వర్యులు సీతక్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మహిళా సోదరీ మణులు . ఎలుబాక గ్రామంలో మహిళా సోదరీమణులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ సర్పంచ్ మంకిడి నరసింహ స్వామీ , మండల సీనియర్ నాయకులు కడారి లక్ష్మయ్య , బొల్లి వెంకట్ రెడ్డి , రేపాక సంతోష్ రెడ్డి , తొలేం కృష్ణ , కారేంగుల రాంబాబు , మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , మహిళా నాయకురాలు కాలే నాగేంద్ర , తదితర నాయకులు పాల్గొన్నారు.

# చిందు యక్షగాన కళాకారుడు మృతి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల్ నారాయణపూర్ గ్రామానికి చెందిన గడ్డం రాజసుందర్ మృతి చెందారు. ఈయన గత 40 సంవత్సరాల నుంచి చిందు యక్షగాన కళా రంగంలో ప్రావీణ్యం పొంది తాత తండ్రుల నుండి నాటకాలు యక్షగానాలు వేయటంలో ప్రసిద్ధి తన కలను గుర్తించి ఉమ్మడి భూపాలపల్లి జిల్లాలో జిల్లా ఉత్తమ కళాకారునిగా రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా గౌరవ మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా అవార్డు సన్మానం పొందారు.

గడ్డం రాజేందర్ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గతంలో రేడియో టీవీలలో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. జన్మభూమి మూఢనమ్మకాలపై ఎయిడ్స్ అవగాహనపై పచ్చదనం పరిశుభ్రత పై మా ఊరు మా చెరువు కార్యక్రమాలలో అనేక ప్రభుత్వ ప్రైవేటు సంస్థల లో కార్యక్రమాలను ఇచ్చారు. వీరికి తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ నుండి 10 లక్షల రూపాయలను ఎక్స్గ్రేషగా ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని చిందువక్కల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు కోరారు. వీరి మృతి తీరనిలోటని జాతి బిడ్డను కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు రాజ సుందర్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిందు హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గజవెల్లి గణపతి, పచ్చ కార్యదర్శి గణేష్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు గడ్డం హరిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి, ములుగు జిల్లా అధ్యక్షులు చిరంజీవి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పున్నమి చందర్, శరత్, శ్రీనివాస్ నరహరి, శ్రీహరి, సింహాద్రి, తిలక్ తదితరులు నివాళులర్పించారు



# లక్నవరం తైబందీ వెంటనే ప్రకటించాలని రైతు సంఘం డిమాండ్

**గోవిందరావుపేట, నవంబర్ 25 డిడి 9 వార్త**

మండలంలోని పస్రాలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ, లక్నవరం చెరువు కింద ప్రాంతాల్లో తైబందీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా లక్నవరం చెరువు కింద రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారని తెలిపారు. ఎకరాకు 20 బస్తాలు కూడా రాకపోవడం, సుమారు 14-15 క్వింటాళ్లకే దిగుబడి పడిపోవడం రైతులను ఆర్థికంగా దెబ్బతీసిందని వెంకటరెడ్డి పేర్కొన్నారు. గత రబీ సీజన్‌లో వడగండ్ల వానల వల్ల కూడా రైతులు భారీ నష్టాలు ఎదుర్కొన్న విషయం గుర్తుచేశారు. ప్రస్తుతం లక్నవరం చెరువులో 33 అడుగుల నీరు నిల్వ ఉండగా, ఈ స వత్సరం సుమారు 6,500 ఎకరాలకు నీరు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. తైబందీ ముందస్తుగా ప్రకటిస్తే, రైతులు రాబోయే రబీ సీజన్ పనులకు తగిన విధంగా సిద్ధం కావచ్చని అన్నారు. అలాగే రంగాపూర్, కోట, శ్రీరాంపతి కాలువల పూర్తి ఆయకట్టుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రభుత్వాన్ని వెంకటరెడ్డి కోరారు. ఈ సమావేశంలో గుండు రామస్వామి, కాప కోటేశ్వరరావు, సామ శ్రీనివాస్‌రెడ్డి, ఖ్యాతం సూర్యనారాయణ, బానోతు మంక్తియా నాయక్, కన్నోజు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం @150 సంవత్సరాలు పస్రా లో దేశభక్తి గేయోత్సవం

**గోవిందరావుపేట, నవంబర్ 25 డిడి 9 వార్త**

మండలంలో ని పస్రా గ్రామంలో మంగళవారం, వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని భాజపా మండల అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం గేయ ఉత్సవాల జిల్లా కన్వీనర్ & జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్ హాజరై ప్రసంగిస్తూ—"వందేమాతరం" గేయం 1875లో బంకిం చంద్ర ఛటర్జీ రచించినప్పటి నుంచి దేశభక్తి భావాలను ప్రజల్లో నూరిపోసే శక్తిగా నిలుస్తూ వచ్చింది. దేశ స్వాతంత్ర్య సమరయోధులను బ్రిటిష్ వలసవాదానికి వ్యతిరేకంగా ఐక్యం చేసి, పోరాటానికి ప్రేరణనిచ్చిన గేయమిదేనని ఆయన గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ఒక సంవత్సరం పాటు ఈ వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మహోత్సవాన్ని నవంబర్ 7, 2025న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యూఢిల్లీలో ప్రారంభించిన విషయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ "వందేమాతరం కేవలం పాట కాదు... దేశభక్తి, త్యాగం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటానికి ప్రతీక" అని పేర్కొన్న విషయాన్ని జాడి వెంకట్ గారు సమావేశంలో వివరించారు. 1882లో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన "ఆనంద మఠం" నవలలో వందేమాతరం మొదటి సారిగా ప్రచురితమైంది. 1950లో భారత జాతీయ గేయంగా అధికారికంగా స్వీకరించబడింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి దేవేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవిందర్ రెడ్డి, మద్దినేని తేజరాజు, భర్తాపురం నరేష్, తాడ్వాయి మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్, సిద్దబోయిన సురెందర్, కర్ర సాంబశివరెడ్డి, కొమురపాలెం ధర్మారావు, పసుల బాబురావు, రుద్రారపు సురేష్, లలిత, మేరుగు సత్యనారాయణ, అంజిరెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరరావు, ఆకుల రవిందర్ మురళి, సోమిరెడ్డి, మంజ్యా నాయక్, నిడుమోలు శ్రీనివాస్, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# అన్నారం ఇసుక ర్యాంపు వద్ద తీవ్ర ఉద్రిక్తత

- **సొసైటీ సభ్యుల మధ్య చిచ్చు పెట్టిన కాంట్రాక్టర్లు**

**మణుగూరు – డిడి9 వార్త**

అన్నారం ఇసుక ర్యాంపు వద్ద రెండు సొసైటీల మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. ర్యాంపు నిర్వహణ విషయంలో కాంట్రాక్టర్ల ప్రోత్సాహంతోనే ఈ ఘర్షణలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా తామే ర్యాంపు పనులు నిర్వహిస్తున్నామని ఒక వర్గం సభ్యులు చెబుతుండగా, తమకూ ఉపాధి అవకాశాలు కల్పించాలని మరో సొసైటీ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో మహిళల మధ్య పరస్పర దాడులు చోటు చేసుకోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. వివాదం పరిష్కారం అయ్యే వరకు లారీల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ర్యాంపు రోడ్డుపై బైఠాయించి నిరసన కొనసాగిస్తున్నారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పైడాకుల అశోక్‌కు రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక

- **శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు**

**గోవిందరావుపేట, నవంబర్ 25 డిడి 9 వార్త**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పైడాకుల అశోక్ ని గోవింద రావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింత క్రాంతి మాట్లాడుతూ, "అశోక్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయిలో మరింత బలపడాలని మా ఆకాంక్ష" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులైనములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్,జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ, నాయకులు మణి చందు తదితరులు పాల్గొన్నారు.

## మురుమూరు గ్రామసర్పంచ్ అభ్యర్థిగా మమ్మల్ని గెలిపించండి మగ్గిడి ఉమాదేవిసాగర్

- ***ప్రజా సేవే లక్ష్యంగా ప్రజా సేవకుడిగా పని చేస్తా ఉమాదేవి -సాగర్**

**అంతర్గాం, పాలకుర్తి రిపోర్టర్ నవంబర్ 25 (డి డి 9 వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మమ్మల్ని ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను మగ్గిడి ఉమాదేవి సాగర్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపైన నమ్మకం చూపి నాకు గ్రామ ప్రజలు ఓటేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని, పేద,ధనిక, నిరుపేదలకు, రైతులకు ,వృద్ధులకు, విద్య, వైద్య,,వ్యాపార, గృహ ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూస్తానని ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల నుండి ఇలాంటివి ఆశించకుండా,స్వార్థం లేకుండా నిస్వార్థ సేవతో సేవ చేస్తూ మీకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ నేను ఉంటానని ప్రశ్నించే గొంతుకను అయితానని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి సహాయ, సహకారాలు అందిస్తూ మన గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి ముందుంటానని, గ్రామ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని మగ్గిడి ఉమాదేవి సాగర్ కోరుతూ అభ్యర్థిస్తున్నారు




# సింగరేణి గనుల్లో నిరసన ధ్వనులు

**డిడి9వార్త/రామగుండం నవంబర్ 25:**

మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే?నిరవధిక సమ్మెలకు వెనకాడం. ఐ కృష్ణ జి ఎల్ బి కే ఎస్ ఐ ఎఫ్ టీ యూ,వర్కింగ్ ప్రెసిడెంట్. కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ మోడీ సర్కార్ 29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చినందుకు నిరసనగా సింగరేణి వ్యాప్తంగా "నిరసనలకు"సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.ఈ మేరకు రామగుండం రీజియన్ పరిధి లోని ఆర్ జి I ఏరియాలో 1,ఇంక్లైన్ , 2ఇంక్లైన్ ,2ఏ,11ఇంక్లైన్ గనుల్లో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఐ క్రిష్ణ మాట్లాడుతూ. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం స్వతంత్ర భారతంలో అమలు జరుగుతున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా కార్పొరేట్ శక్తులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి కార్మికుల శ్రమను దోచుకోవడానికి




కార్మిక ఉద్యమాలను అనుచడానికి బడా పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ లేబర్ చట్టాల్ని తీసుకొచ్చారనీ అన్నారు.ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఉద్యమాలు ఆందోళన నలు నిర్వహించినప్పటికీ. కార్మిక ఉద్యమాలను కార్మిక సంఘాల చర్చలను పరిగణలోకి తీసుకోకుండా నిరంకుశంగా నేడు అమలు చేయుటకు మోడీ ప్రభుత్వం పూనుకుందని ఈ నాలుగు కార్మిక చట్టాలు భవిష్యత్తులో కార్మిక వర్గానికి ఉరి తాళ్ళుగా మారుతాయి అని. అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను నిలిపివేయక పోతే సింగరేణి కార్మికులు నిరవధిక సమ్మెలకు వెనకాడరని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జి ఎల్ బి కే ఎస్ ఐ ఎఫ్ టీ యూ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, ఈదునూరి రామకృష్ణ, రామగుండం రీజియన్ అధ్యక్షులు, ఎస్ ప్రసాద్, చింతల శేఖర్ (ఆర్ జి 1 అధ్యక్ష కార్యదర్శులు) జి రాములు ఏ ఐ ఎఫ్ టీ యూ,రాష్ట్ర అధ్యక్షులు, ఐ రాజయ్య,సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏం కొమురయ్య, రాజనర్సు. తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల రుణాలు మహిళలకు ఆర్థిక భరోసా

- **ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ సగటు మహిళ ఆత్మగౌరవం.**
- **ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగాలి.**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని, రుణాలను సద్వినియోగించుకొని మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ములుగు నియోజకవర్గానికి చెందిన 9 మండలాల స్వయం సహాయక సంఘాలకు రెండు కోట్ల 26 లక్షల 76 వేల వడ్డీలేని రుణాల చెక్కును పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను ప్రారంభించి అంగరంగ వైభవంగా అమలు పరచడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్రంలోని సగటు మహిళల ఆత్మగౌరవంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక గ్రూపు సభ్యులకు 20 లక్షల రూపాయల రుణాన్ని అందించి వారిని వ్యాపారస్తులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. సగటు మహిళ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యవసరాలకు అధిక వడ్డీలతో అప్పులు తీసుకొని ఆర్థికంగా చాలా నష్టపోతున్నారని వారందరినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మహిళలపై అత్యంత నమ్మకంతో ఎలాంటి తనకా లేకుండా వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.

మహిళా సంఘాలకు 202526 ఖరీఫ్ సీజన్ లో 60 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని వాటి ద్వారా 21,364 క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేవారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దృష్ట్యా ప్రభుత్వం పెట్టుబడి సహాయం ద్వారా జిల్లా లో 1300 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలను తక్షణమే అందించగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించు కున్నారని తెలిపారు. ములుగు జిల్లాలో మొత్తం 3500 ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయగా , 2900 ఇండ్లు నిర్మాణం ప్రారంభం అయిందని , 600 గృహాలు స్లాబ్ నిర్మాణం వరకు పూర్తి అయ్యాయని త్వరలోనే గ్రామీణ ప్రాంతంలో ఉండే నిరుపేద మహిళలు సొంతింటి కలను నెరవేర్చుకోబోతున్నారని అన్నారు.

ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఇతర మంత్రులు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఈ అభివృద్ధిలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ములుగు కేంద్రంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని మహిళలందరికీ సొంత ఆడబిడ్డలుగా భావిస్తున్నారని, మహిళల కష్టాలను అర్థం చేసుకొని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నారని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఎల్డిఎం జయ ప్రకాష్, ఏపిడి శ్రీనివాస్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఖబర్దార్ సానికొమ్ము రమేష్ రెడ్డి

- మంత్రి సీతక్కని విమర్శించే స్థాయి కాదు
- ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని
- కాంగ్రెస్ పార్టీ అంటేనే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ...
- కాంగ్రెస్ పార్టీ అంటేనే తెలంగాణ స్వరాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ...
- ఓట్ల కోసం మీ బి.ఆర్.ఎస్. పార్టీలాగా పథకాలు ఇచ్చే పార్టీ కాదు...
- 130 ఏండ్ల చరిత్ర కలిగిన అతి పెద్ద పార్టీ కాంగ్రెస్ పార్టీ...
- కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక విలువలు కూడా బి.ఆర్.ఎస్.పార్టీకి లేవు...
- ఓట్ల కోసం డ్రామాలాడే పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ
- ఇకనైనా ఒట్టి మాటలు కట్టి పెట్టీ మార్పును స్వాగతించండి...
- బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు అభివృద్ధికి అడ్డుపడకుండా సహకరించండి...
- ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత మంత్రి సీతక్క చేసే అభివృద్ధినీ విమర్శించడం దారుణం...
- కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ఎన్నో సంక్షేమ పథకాలు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలో మహిళా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని గారు విచ్చేసి ఖబర్దార్ సానికొమ్ము రమేష్ రెడ్డి ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ సందర్భంగా గుంటోజు పావని మాట్లాడుతూ ఓట్ల కోసం రాత్రికి రాత్రే ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ చేసి ఓట్లను దండుకున్న చరిత్ర బి.ఆర్.ఎస్.పార్టీకి ఉంది అని, అంతేకాని కాంగ్రెస్ పార్టీ అంటేనే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ స్వరాష్ట్రం ఇచ్చిన పార్టీ, దేశానికి అత్యున్నత రాజ్యాంగం రాసిన పార్టీ, దేశానికి గణతంత్రాన్ని ప్రసాదించిన పార్టీ అని, ముందు కాంగ్రెస్ పార్టీ యొక్క 130 ఏండ్ల చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి అని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకుడు సానికొమ్ము రమేష్ రెడ్డికి చురకలు అంటించారు. ప్రతి ఆడబిడ్డను కోటేశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చేస్తుందని, అలాంటి పార్టీ మీద కావాలని ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. ప్రజా పాలన దినోత్సవాల సందర్భముగా ప్రతి ఆడబిడ్డకు పెద్దన్నగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీరను బహుకరిస్తే, దానిని కూడా మీరు విమర్శిస్తూ, పైశాచిక ఆనందం పొందుతున్నారని, ఇకనైనా మారండి అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికీ అయిన ఓట్ల కోసం ప్రజలకు కావాలని నాసి రకం చీరలు పంపిణీ చేసిన దరిద్రమైన చరిత్ర మీ బి.ఆర్.ఎస్.పార్టీ మీద ఉంది గుర్తుంచుకోండి అంటూ, ఇకనైనా మీ బుద్ధి మార్చుకోండి అని అన్నారు. మంత్రి సీతక్క గారు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసే సందర్భముగా ఒక సాధారణ మహిళగా తానే స్వయంగా ఇందిరమ్మ చీరను కట్టుకొని, అందరూ సమానమే అనే నినాదంతో, తన నిర్మలత్వాన్ని, సహజ గుణాన్ని చాటుకుంటే, బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులేమో ములుగు జిల్లా అభివృద్ధికి అడుగడుగున అడ్డు పడుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్న నీచమైన తత్వంతో బ్రతుకుతున్నారని, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకొని మాట్లాడు అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్టల రాధిక, ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల స్వర్ణ, ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అల్లూరి సంధ్య తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.



# కొత్త కిషోర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

- బొమ్మక్ కళ్యాణ్

**బోడుప్పల్,నవంబర్ 25,(డిడి9 వార్త)**

మెడ్చల్ మల్కాజగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ బి.బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ బొమ్మక్ కల్యాణ్ కుమార్ ఆయనను కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు, అలాగే అంబేద్కర్ నగర్ ఫేజ్-3 జాయింట్ సెక్రటరీ రాహుల్ పాల్గొన్నారు

# రామగుండం ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి భయంతో ధర్నాలకు దిగుతున్న 420

**డిడి9వార్త /రామగుండం నవంబర్ 25:**



నిరుపేద కుటుంబాల మహిళల పుస్తమట్టెలు అమ్మేలా చేసిన కోరుకంటి.

ప్రజల గుండెల్లో పనుల భయం చూపిన ఆర్ ఎఫ్ సి ఎల్,దొంగ కోరుకంటి.

గత పాలనలో ఆర్ ఎఫ్ సి ఎల్ లో ఉద్యోగులు పెట్టిస్తా అని డబ్బులు తీసుకొని ప్రజల ప్రాణాలు తీసిన కోరుకంటి.ట్రాక్టర్ డ్రైవర్ల పొట్ట మీద కొట్టి ఇసుక మాఫియా చేసిన కోరుకంటి.గత పరిపాలనలో పింకీ కుక్కలకు అభివృద్ధి చేయ చేతగాక. ఈరోజు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకుంటున్న కోరు కంటి ఒక దిక్కు హరినాధుడు ఇంకో దిక్కు పనికి మాలిన ముట్టడి చేస్తే ప్రజలు చీ కొడతారు అని తెలిసి ఎవరి దారి వారు చూసుకున్న చందర్ రాష్ట్ర సమితి, హరి రాష్ట్ర సమితి మరియు అమెరికా రాష్ట్ర సమితి.ఈ గుడు గుడు గుంజం ఆటలు చూసి ప్రజలు టీవీ లో వచ్చే జబర్దస్త్ కామెడీ షో చూసే బదులు వీళ్ళ మూడు ముక్కలాట పిచ్చి చేష్టలు చూస్తే రోజంతా నవ్వుకోవచ్చు అని అనుకుంటున్నారు పది సంవత్సరాలు గా రాముగుండాన్ని బొందల గడ్డగ మార్చిన దొంగల బీఆర్ఎస్ పార్టీ వారు రామగుండాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్న మన రామగుండం అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాకూర్ అన్న అభివృధి మరియు ప్రజా పాలనను చూసి ఓర్వలేక పోతున్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాలన లో రామగుండం అభివృద్ధి జరిగితే ప్రజలు ఇక మా లాంటి నాయకులకు ఓటు వేయరు అనే భయం లో పడి ఒక దిక్కు కోరుకొండి ఇంకో దిక్కు హరినాథుడు, ఇంకో దిక్కు అమెరికా కుక్క,పిచ్చి వారు అయి ఏం చేయాలో తోచక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అభివృద్ధి చూసి చూడలేక పో తున్న ఖబర్దార్ టిఆర్ఎస్ నాయకులు రా మీరు కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తే సహించేది లేదు కాంగ్రెస్ పార్టీ పెద్ద పెల్లి జిల్లా నాయకులు గుండేటి శంకర్ ఒక ప్రకటనలో హెచ్చరించడం జరిగింది.




# 46. జీ ఓ తెచ్చి రిజర్వేషన్లు కల్పించి బిసిల గొంతు గోసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు..

- రాష్ట్ర వైఖరికి నిరసనగా భారీ. కార్యక్రమం...
- జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆదేశాలతో. రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలా వైఖరికి నిరసనగా భారీ. కార్యక్రమం .

**పినపాక/ నవంబర్ డి డి 9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరులో జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆదేశాలతో. రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలా వైఖరికి నిరసనగా భారీ. కార్యక్రమం . పార్టీ టూ పర్సెంట్ కు వ్యతిరేకంగా 46జిఓ తెచ్చి రిజర్వేషన్లు అమలు చేసినందున మా బిసిల గొంతు కోసి మాకు తీవ్ర అన్యాయం చేసిన ఈ కేంద్ర రాష్ట్ర గవర్నమెంట్ ను వ్యతిరేకిస్తూ ఈ కార్యక్రమం చేయడం జరిగినది. జై బీసీ జై జై బీసీ బీసీ జేఏసీ ఐక్యత వర్ధిల్లాలి. ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి బుర్ర సోమేశ్వర గౌడ్ . గౌరవ అధ్యక్షులు జివి గారు మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సాంబశివరావు , మండల మహిళా అధ్యక్షురాలు బా శెట్టి కవిత , మండల ప్రధాన కార్యదర్శి రమాదేవి , ప్రచార కమిటీ చైర్మన్ నరసమ్మ ,గౌరవ సలహాదారు రోహిణి యాదవ్ , చంద్రమౌళి , శిరీష , గుర్రం శ్రీను , మధు బుర్ర సదానందం గౌడ్ , ఇంకా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి నవంబర్ 25 (డిడి 9 వార్త )**

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం నాడు ఆయన మొగుళ్లపల్లి మండలంలో పర్యటించి ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఏరియా ఆఫీసర్ యాప్‌లో భాగంగా నర్సరీ, పల్లె ప్రకృతి వనం, పొన్నాల లక్ష్మీ వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలు పెంపకం పరిశీలించారు.ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన మొక్కల సంరక్షణ, పరిశుభ్రత పనులను పరిశీలించారు. అనంతరం పొన్నాల లక్ష్మీ వ్యవసాయ పొలంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన 70 కొబ్బరి మొక్కల పెంపకాన్ని పరిశీలించి, మొక్కల పెరుగుదల, నీటి సదుపాయం, రక్షణ చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వహణకు ప్రతి నెల 900 రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. నాటిన మొక్కలు చక్కగా పెరిగేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ పనులు నాణ్యతతో, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో డిఆర్డీఓ బాలకృష్ణ, ఏపీఓ సునీత, టీసీ రాము, టిఏ పాల్గొన్నారు.





# ప్రెస్ క్లబ్  కార్యవర్గం ఎన్నిక

**కాళేశ్వరం నవంబర్ 25 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుని గా కోరుకొప్పుల సదాశివ్, ఉపాధ్యక్షులుగా తోట చంద్రశేఖర్, రెవెల్లి రాకేష్, ప్రధాన కార్యదర్శిగా మేకల మహేష్, సహాయ కార్యదర్శులుగా కోండ్ర తిరుపతి గౌడ్, రెవెల్లి రాజబాబు, రెవెల్లి సంతోష్ కుమార్, కోశాధి కారిగా రెవెల్లి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా కొండగొర్ల సంతోష్, తాళ్లపల్లి రాజశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో పాత్రికేయులు నిట్టూరి నగేష్, కావేరి రామకృష్ణ, గాడిచర్ల కిషన్ లు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు అభినందిస్తు శుభాకాంక్షలు తెలిపారు

# ప్రజాసేవే ధ్యేయంగా భూక్య సుమలత ప్రయాణం

- **అధిష్టానం ఆదేశిస్తే పసర గ్రామ పంచాయతీ సర్పంచ్ రేసులో సుమలత**



**ములుగు క్రైమ్ బ్యూరో డిడి 9వార్త**

గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకమని భావిస్తున్న నాయకురాలు భూక్య సుమలత సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పుతున్నారు. ఇటీవల గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా పెరిగిన సమయంలో, సుమలత సొంత ఖర్చుతో పాటు దాతల సహకారంతో బోన్లు ఏర్పాటు చేసి, రెండువేల పైచిలుకు కోతులను పట్టించి చత్తీస్‌గఢ్ అడవి ప్రాంతంలో వదిలివేయించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై ఆమె చూపిన వేగవంతమైన స్పందన గ్రామస్థుల్లో విశ్వాసాన్ని పెంచింది. రాజకీయ రంగంలో భూక్య సుమలతకు ఎదురైన అడ్డంకులు చిన్నవేమీ కావు. గతంలో రెండుసార్లు సర్పంచ్ పదవికి పోటీ చేసి ఓటమిని చవిచూసినా, వెనుకడుగు వేయకుండా ప్రజాక్షేత్రంలో సేవను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. "పదవి రాకపోయినా, సేవ ఆగకూడదు" అనే నమ్మకంతో గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం, మహిళా సంఘాల సమస్యలకు తోడ్పడడం, పేద కుటుంబాలకు సహాయం అందించడం వంటి పనులు ఆమెను ప్రజలకు మరింత చేరువ చేశాయి.



స్థానిక ఎన్నికల వాతావరణంలో ఈసారి సుమలత తిరిగి బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామ స్థాయిలో ఉన్న పరిచయ వలయం, మహిళా వర్గాల మద్దతు, సమయానుకూల స్పందన——ఇవి ఆమెకు బలం కావచ్చని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రత్యర్థులు కూడా బలమైన పోటీ ఇవ్వొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

"రెండుసార్లు వెనుకడగుపడ్డా... ఈసారైనా అదృష్టం కలిసొస్తుందా?" అన్న ప్రశ్న గ్రామ రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.



# వేం. నరేందర్ రెడ్డిని కలిసిన పున్న కైలాష్ నేత

**నల్గొండ,నవంబర్ 25,(డిడి9 వార్త)**

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపునిచ్చే నేతగా పున్న కైలాష్ నేతను డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, ఆయన మంగళవారం హైదరాబాదులో సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభివందనం తెలిపారు.

జిల్లా పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల్ల పార్టీ కార్యకలాపాలపై నల్గొండ జిల్లాలో పార్టీకి ఉన్న బలం, భవిష్యత్ ను మరింత దృఢంగా ముందుకు తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన తగు సూచనలు సలహాల పై చర్చించినట్టుగా తెలిసింది.







ఈ సందర్భంగా పున్న కైలాష్ మాట్లాడుతూ

"జిల్లా అభివృద్ధి, పార్టీ పని, కార్యకర్తల గౌరవం ఇవి మూడు మా ప్రధాన లక్ష్యాలు అని వేం నరేందర్ రెడ్డి మార్గదర్శకంతో ముందుకు సాగుతాం" అని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నల్గొండ జిల్లాలో పార్టీ పునరుజ్జీవనానికి ఈ భేటీ ఒక మంచి సంకేతంగా నిలిచింది.

# లక్ష్మీదేవిపేట, లక్ష్మీపురం గ్రామాలలో చీరల పంపిణీ

- **ఆడపడుచులందరికి రేవంతన్న సర్కారు చీర-సారెలు అందజేత**
- **కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో మహిళాసంఘాలకు చీరల పంపిణీ**
- **ప్రతి ఆడబిడ్డ కండ్లల్లో ఆనందం వెల్లివిరిసే వేలా...**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు,జిల్లాఅధ్యక్షులుపైడాకుల. అశోక్ సూచనలమేరకు,వెంకటాపూర్(రామప్ప)మండలంలోని లక్ష్మీదేవిపేట, లక్ష్మీపురం గ్రామాల్లోకాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సోదరీమణులకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమం గ్రామంలోఏర్పాటు చేసి,ఆడపడుచులందరికీ చీరలు పంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఎంతో మంది పేద బడుగు బలహీనవర్గాలకు తోడుగా నిలుస్తూ,ప్రతి ఒక్క ఆడబిడ్డకు సొంత ఇంటి ఆడబిడ్డలా చీరసారెలు పంచి ప్రతి ఒక్కరి కండ్లల్లో ఆనందంనింపుతున్నందుకు ముఖ్యమంత్రిరేవంత్రెడ్డి కి,మంత్రివర్యులుసీతక్క కి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపిన మహిళా సోదరీమణులు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రాష్ట్ర నాయకులు,జిల్లా&మండల నాయకులు





# కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

- **పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి**
- **లక్ష్మీదేవిపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బండి సురేష్ అసిస్టెంట్ సెక్రెటరీ సూత్రాల రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గా బాధ్యతలు తీసుకున్న బండి సురేష్ ను తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రంల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పేట కాంప్లెక్స్ పరిధి ఆర్ పి లు పూర్ణిమ, శ్రీనివాస్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన మండల ప్రజా పరిషత్ అధికారి సుమలత





**అంతర్గాం,పాలకుర్తి రిపోర్టర్ నవంబర్ 25, ( డి9 వార్త ):**

పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం పెద్దంపేట, రాయదండి గ్రామాలలోని అభివృద్ధి పనులను మండల ప్రజా పరిషత్ అధికారి సుమలత పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా పరిషత్ అధికారి మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించి, గ్రామాలలో అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న తమకు చెప్పమని ప్రజలను కోరడం జరిగింది. దీనిలో భాగంగానే రాయకండి గ్రామంలోని ప్రైమరీ పాఠశాల, అంగన్వాడి కేంద్రంను సందర్శించి శితిలా అవస్థకు చేరుకున్నటువంటి ప్రైమర్ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి, వాటికోసం అక్కడ ఉన్నటువంటి అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకోగా వారు గతంలో నూతన భవనాలకు ప్రపోజల్ పెట్టడం జరిగిందని దానికి అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజాపరిషత్ అధికారి మీకు నూతన భవనాలను త్వరలోనే నిర్మించే విధంగా చూస్తానని తెలుపుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకుని ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలియపరస్తు, గ్రామ ప్రజలకు గ్రామ సమస్య ఎలాంటి సమస్య వచ్చిన మాకు తెలియపరిస్తే మీ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తానని మండల ప్రజాపరిషత్ అధికారి సుమలత తెలిపారు. అనంతరం నూతనంగా వచ్చినటువంటి మండల ప్రజా పరిషత్ అధికారి సుమలతకు గ్రామపంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామ సిబ్బంది, రాయదండి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ శాలువలతో సన్మానించడం జరిగింది. మండల ప్రజాపరిషత్ అధికారి సుమలత, పంచాయతీ కార్యదర్శి హరీష్, తాజా మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.



# బాగున్నారా... ఏం చదువుతున్నారు

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి నవంబర్ 25 ( డిడి 9 వార్త )**

స్వయంగా జిల్లా పాలనాధికారే పాఠశాలకు వచ్చి విద్యార్థులతో ముచ్చడించడంతో విద్యార్థులు అవక్కయ్యారు. మంగళవారం మొగుళ్లపల్లి మండలం ఇసిపేట ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 7వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించి, విద్యార్థులు బావున్నారా ... ఏ సబ్జెక్టులు చదువుతున్నారు ... ఉదయం నుండి ఏమేమి చదివారు? రాగి జావ తాగారా?" అంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం అంగన్ వాడి కేంద్రాన్ని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని 47 మంది మాత్రమే ఉండడంపై ఉపాధ్యాయులను కారణాలు అడిగి తెలుసుకుని, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. బోధన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. గ్రంథాలయం నిర్వహించాలని విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట డిఆర్డీఓ బాల కృష్ణ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అంజన్నకు అభిషేకం...

# రామయ్యకు కల్యాణం

- **దేవస్థానం నిత్యన్నదాన పథకంకు రూ.లక్ష విరాళం**

**భద్రాచలం, నవంబర్ 25 డిడి 9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ఆవరణలో ఉన్న దాసాంజనేయస్వామి వారికి మంగళవారంను పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకం, తమలపాకులతో అర్చన నిర్వహించారు. అలాగే నిత్య కల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్య దారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అలాగే దేవస్థానం నిత్యన్నదాన పథకంకు ఖమ్మంలోని దంసలాపురంకు చెందిన దుర్గినేని వెంకటేశ్వర్లు, సీతాకుమారి దంపతులు లక్ష రూపాయల విరాళం అందజేశారు.



# పంటలు పోతున్నాయి.. చావమంటారా..

- **మిర్చి తోటలపై దుమ్ము పారుతోంది**
- **తోటల ఎదుగుదల ఆగిపోయింది**
- **వేలకు వేలు పెట్టుబడులు పెట్టాం**
- **టిజి ఎండిసి పివో ముందు రైతుల ఆవేదన**

**భూపాలపల్లి నవంబర్ 25 (డి డి 9 వార్త )**

ఇసుక రీచులకు తోవలను ఇచ్చాము.. స్టాక్ యార్డ్లకు మా భూములను ఇచ్చాము ... నీళ్లను ఇచ్చాము.. సకల సౌ కర్యాలు కల్పించాము.. ఇసుకతో సర్కారు నడుస్తోంది కానీ మా నోళ్ళల్లో దుబ్బ కొడుతోంది. ఇది జిల్లాలోని మహాదేవపురం ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచుల వద్ద రైతుల ఆవేదన. జిల్లా లోని మహాదేవపురం మండలం లోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల వల్ల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి ప్రాంతమంతా సారవంతమైన నల్ల రేగడి భూములతో నిండి ఉంటుంది. అలాంటి భూముల్లోనే రైతులు వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి లతోపాటు అనేక రకాల పంటలు పండిస్తూ ఉంటారు. అయితే ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో ఏర్పాటు అయిన ఇసుక రీచులు రైతుల నోళ్లల్లో మట్టిని కొడుతున్నాయి. ఇసుక రీచుల్లోకి వచ్చే భారీ వాహనాలు లేపే దుమ్ము చేలపై పారుతుండడంతో మిర్చి మొక్కల ఎదుగుదల ఆగిపోవడంతో పాటు ఆ మొక్కలపై రైతులకు వేసే పిచికారి మొత్తం ఆ దుమ్ము పైనే ఉండడంతో తెగుళ్లు కూడా సోకుతూ పంట ఎదుగుదలతో పాటు దిగుబడులకు అడ్డంకిగా మారుతుంది . ఇసుక రీచులు నిర్వహించే ప్రాంతంలో రీచుల కాంట్రాక్టర్లతో పాటు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ (టిజిఎండిసి ) శాఖ ద్వారా నీటిని చల్లే టాంకర్లను ఏర్పాటు చేసి నీటిని చల్లించాల్సి ఉంటుంది కానీ ఆ పరిస్థితి ఇక్కడ కాన రాకపోవడంతో రోడ్లపై వెళ్తున్న వాహనాలు లేపుతున్న దుమ్ముతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా కూడా నష్టపోయే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఇప్పటి కైనా ఆ శాఖ అధికారులు స్పందించి రైతులు నష్ట పోకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. పార్కింగ్ తో పాటు నీళ్లు కూడా చల్లిస్తాము .. రామకృష్ణ పివో టిజి ఎండిసి. ఇసుక రీచులను నిర్వహించే ప్రాంతాల్లో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం, నీటి టాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు వాహనాల రద్దీని తగ్గించేందుకు త్వరలోనే పార్కింగ్ స్థలాన్ని కూడా ఏర్పాటు చేస్తాం, ఉన్నతాధికారులతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తూ రైతులకు ఏ విధమైన నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటాం .





# ఎస్సై చొరవతో రోడ్ మరమ్మతులు..

**కరకగూడెం ,నవంబర్ 25 డిడి 9 వార్త:**

కరకగూడెం మండలం పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు తెగి రోడ్డుపై భారీ గండి పడింది నిత్యం రద్దీగా ఉండే బయ్యారం టు తాడ్వాయి ఆర్ అండ్ బి రహదారి పై గండి పడటంతో వాహనదారులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు ఈ యొక్క రోడ్డుపై యాక్సిడెంట్లు జరిగిన సందర్భాలు చాలా ఉన్నాయి కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు ప్రతిరోజు వివిధ పనులతో గ్రామాలలో కి వస్తున్నప్పుడు ఈ యొక్క రోడ్డుపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ పోయించి రోడ్డును చదును చేయించినారు ఎస్సై గారు చేసిన ఈ యొక్క మంచి పనికి గాను నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణించే గ్రామాలలోని ప్రజలు వాహనదారులు ఎస్ఐ గారిని అభినందించారు కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అనంతారం మాజీ ఉపసర్పంచ్ అత్తే సత్యనారాయణ పసునూరి అంజయ్య జెసిబి యజమాని శివానంద్ పాల్గొన్నారు..





# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**చింతకాని, నవంబరు 25,(డీడీ 9 వార్త):**

మండలపరిధిలోని నాగుల వంచ గ్రామానికి చెందిన జిపిఓ షేక్ ఉద్దండు సాహెబ్ కుమారుడు షరీఫ్,మహాభూబి పెండ్లికి ముఖ్య అతిథులుగా మండల నాయకులు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారి ఇరువురికి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాబ్జి ప్రసాద్, గిరధావర్లు ఏకవీర, జగదీష్ వివిధ గ్రామాల జిపిఓ లు, లాల్ జాన్ పాషా,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల బిజెపి సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్, టిఆర్ఎస్ నాయకులు తోటకూరినాగేశ్వరరావు,అంబటిసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం అడవిలో పారిశుద్యం మాటేమిటో..?!!

- భక్తులకు శాపంగా మారిన పారిశుద్యలోపం,,,
- అటవిశాఖ అధికారులుఅడవి నిశుభ్రం చేసెదెప్పుడో,,?!!
- చెక్ పోస్టుల వద్దవసూళ్లు చేసె డబ్బులేమవుతున్నట్లు,,,
- అడవిలో విడిదిచేసిన భక్తులు అనారోగ్యమె,,,



**ఏటూరునాగారం క్రైం నవంబర్ 25( డిడి 9వార్త )**

మేడారం అడవిలో పెరుకుపోతున్న పారిశుద్యం మాటేమిటో? అని ప్రశ్నిస్తున్నారు,ఈవిషయంపై గత మినిజాతర అనంతరం అటవీశాఖ అధికారులను సమీక్షలో అడిగారు. మేధావులు, పలు గ్రామాల ప్రజలు రాజకీయనాయకులు పూజారులు అడిగితె తాము ఇందుకు తగినచర్యలు తీసుకుని వైల్డ్ లేఫ్,,టెరిటోరీయల్ విభాగాలు కలసి చెత్త,ప్లాస్టిక్, వ్యర్థపదార్థాలను తొలగించుటకు పునుకుంటామన్నారు శివరాంసాగర్ చెరువు, ఆర్టిసి వైజంక్షన్ ,చిలకలగుట్ట, గెద్దొలుగుల గుట్ట అడవిలో తు తు మంత్రంగా ఏరీవేత చేపట్టారు, అనంతరం భక్తల రాక పెరిగింది, మళ్లీ ఎక్కువైంది,

**నిధులు ఉన్నప్పటికి నిర్లక్ష మెందుకో,,?**

పారిశుద్యం ఏరివేతకు కూలీలను ఏర్పాటు చేస్తె శుభ్రంగా తొలగించి కాల బెట్టెదురు, తమకెందుకులే అనేవిధంగా పై జిల్లా అధుకారులు ఉంటున్నారు అనెవిధంగా ఈవ్యవహరంపై ఆరోపలువస్తున్నాయి, అటవీశాఖ చెక్ పోస్టుల వద్దవసూల్ చేసిన డబ్బులను ఏం చేస్తున్నట్లు?పారుశుద్యం ఏరీవేతకు ఉపయేగిస్తె అడవంతా శుభ్రంగా ఉంటుంది కథా అనిప్రశ్నిస్తున్నారు, జిల్లాలో ఇద్దరు ఉన్నతాదికారులు ఉన్నారు మహజాతర సమయం ఆసన్నమౌతుంది, ఇంకాపట్టింపులేకుండా ఉంటున్నారెందుకంటున్నారు. కనీసం జతరపై నిర్వహించె సమీక్ష సమావేశానికి కూడ గైర్హజరు అవుతున్నారు , జాతర పరంగా పలుగ్రామాల నుంచి కొందరు వ్యక్తులు వచ్చిషాపులను ఏర్పాటు చేసుకుంటె మాత్రం ఈస్థలం అటవీశాఖది అని బెదిరిస్తుంటారు,

**ప్లాస్టిక్,నిషేదం ఎక్కడా,,?**

జాతరలో ప్లాస్టిక్ నిషేదం ఎక్కడా? అని పలువు అటవీశాఖ అధికారులను అడుగుతున్నారు, ఈ ప్లాస్టిక్ వాడకం వలన అడవులకె అనర్థాయకం అవుతుంది భక్తులు ఈపారిశుద్యంలోనె వుడిదిచేసి వంటావార్పుచేసి వొల్తున్నారు, భక్తుల ఆరోగ్యంపై ప్రభుత్వానుకి, అటవీశాఖకు, పట్టింపేలేకుండాపోయిందనె విమర్సలు వస్తున్నాయి, ఇదేమిచోద్యమో కాని నిర్లక్షానుకి అద్దంపడుతుందంటున్నారు.





# మణుగూరు డిపో నష్టాలకు కారణం ఎవరు..

- ఆర్ టి సి జె ఎ సి ఆధ్వర్యంలో నాలుగవ రోజుకు చేరిన నిరాహారదీక్షలు..*

**మణుగూరు.నవంబర్ 25**

డిడి 9వార్త మణుగూరు ఆర్ టి సి జె ఎ సి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలు ఈరోజుతో నాలుగవ రోజుకు చేరుకున్నాయి. నిరాహారదీక్ష శిబిరాన్ని సందర్శించిన డిడి 9వార్త ప్రతినిధి తో జె ఎ సి ప్రతినిధులు వారి డిమాండ్ ల గురించి మాట్లాడుతూ.. మణుగూరు గోదావరి ఖని సర్వీసు ను మరల కండక్టర్ తో నడిచే ఎక్స్ ప్రెస్ సర్వీస్ గా పునరుద్ధరించాలని, సింగిల్ డ్రైవర్ సర్వీసులు ప్రమాదాలకు అవకాశం పెంచుతాయని వారు తెలిపారు. మహాలక్ష్మి పథకం అమలు వల్ల డ్రైవర్లు,కండక్టర్లు తీవ్ర శారీరక మానసిక వత్తిడిని ఎదుర్కొంటున్నారని, కె ఎమ్ పి ఎల్, ఈ పి కె పేరుతో అధికారులు పెట్టే ఒత్తిడి రోజువారి వేధింపులుగా మారిందని వారు తెలిపారు. దూర ప్రాంత సర్వీసులకు సరయిన విశ్రాంతి గదులు లేవని, రాత్రి విశ్రాంతి లేక సిబ్బంది శారీరకంగా క్షీణిస్తున్నారని, వెంటనే యోగ్యమైన విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఏడిసి లపై పనిభారం అసమానంగా పెరిగిందని, బాధ్యతలను సమానంగా పంచి వత్తిడిని తగ్గించాలని వారు అన్నారు. డిపో మేనేజరుగారు సహృదయంతో, మానవతా దృక్పథంతో ఆలోచించి కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ప్రయాణికుల అవసరాల దృష్ట్యా వెంటనే తమ పరిధిలోని అంశాలను పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు తెలియజేయవలసిందిగా కోరామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జె ఎ సి ప్రతినిధులు కె వి రామారావు ,(SWF) రీజినల్ సహాయ కార్యదర్శి, ఎస్ ఆర్ బాబు, పి ఎస్ రాములు, ఆర్ ఆర్.బాబు, ఏ,జయరాజు, ఎస్.వాసు, టి.రమేష్, పి.అచ్యుత్ రావు, కె.ఎస్. కుమార్, ఆర్.సిద్ధులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయంలో భారీ కుంభకోణం



- భక్తుల విశ్వాసంతో బట్టల వ్యాపారం
- ఎస్పీఎఫ్ తనిఖీల్లో బయటపడిన వస్త్రాల మాయం
- బయట వస్త్రాలను తెచ్చి, దేవస్థానం దుకాణంలో విక్రయం
- చక్కెర పొంగలి తర్వాత... ఇప్పుడు వస్త్రాల అక్రమం
- పూర్తి విచారణ జరిపిస్తాం -- దేవస్థానం ఈవో దామోదర్‌రావు



**భద్రాచలం, నవంబర్ 25 (డీడీ9 వార్త):**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వరుసగా బయటపడుతున్న అక్రమ సంఘటనలు రామ భక్తులను కలవరపరుస్తున్నాయి. తాజాగా, భక్తులు సమర్పించిన వస్త్రాల విక్రయ కేంద్రంలో బయట నుంచి వస్త్రాలను తెచ్చి అమ్ముతున్న వైనం ఎస్పీఎఫ్ (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) తనిఖీల్లో బయటపడటం సంచలనం రేపింది. ఈ ఘటనతో భద్రాద్రి రామాలయం మరోసారి వార్తల్లో నిలిచింది.

**వస్త్రాల అక్రమ విక్రయ వైనం**

మంగళవారం ఉదయం, ఆలయ ఆవరణలోని దేవస్థానం వస్త్ర విక్రయ కేంద్రానికి ఒక వ్యక్తి బయట నుంచి వస్త్రాలను తీసుకువస్తుండగా ఎస్పీఎఫ్ సిబ్బంది అడ్డుకొని తనిఖీ చేశారు. సాధారణంగా భక్తులు సమర్పించే వస్త్రాలకు దేవస్థానం తరపున 'భద్రాచలం శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి చెందినవి' అని పేర్కొంటూ ప్రత్యేక బార్‌కోడ్‌ను నిక్షిప్తం చేస్తారు. అయితే, పట్టుబడిన ఈ వస్త్రాలపై ఆ బార్‌కోడ్‌లు లేకపోవడంతో అవి దేవస్థానంకు చెందినవి కావని నిర్ధారణ అయ్యింది. వెంటనే ఎస్పీఎఫ్ సిబ్బంది దేవస్థానం అధికారులకు సమాచారం అందించగా, వారు వచ్చి ఆ వస్త్రాలను పరిశీలించి కార్యాలయానికి తీసుకెళ్లారు. పట్టుబడిన వాటిలో 12 పంచెలు, మూడు చీరలు, రెండు శాలువాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీటిని బయట వస్త్ర దుకాణాల నుంచి తీసుకొచ్చి, భక్తుల నుంచి సమర్పించిన వస్త్రాలుగా నమ్మించి విక్రయిస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

**ఈవో స్పందన -- 'విచారణ తప్పదు'**

బయట నుంచి తెచ్చిన వస్త్రాలు పట్టుబడిన సంఘటనపై దేవస్థానం ఈవో కె. దామోదర్‌రావు విలేకరులతో మాట్లాడారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "సదరు వస్త్ర కాంట్రాక్టరుకు నోటీసు జారీ చేసి వివరణ తీసుకుంటాం. అనంతరం చట్టపరమైన చర్యలు చేపడతాం. ఈ అక్రమంలో దేవస్థానం అధికారుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. గతంలోనూ ఇలాంటివి జరిగాయా అనేది కూడా విచారిస్తాం" అని ఈవో దామోదర్‌రావు వివరించారు. ఇటీవల కాలంలోనే రామాలయంలో చక్కెర పొంగలిని అక్రమంగా అమ్ముతున్న వైనం కూడా బయటపడటంతో, తాజాగా జరిగిన ఈ వస్త్రాల అక్రమ వ్యాపారం భక్తుల విశ్వాసాన్ని మరింత దెబ్బతీస్తోందని రామభక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# గంజాయి కేసులో ఇద్దరికీ జైలు శిక్ష

**భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, డిడి 9 వార్త**

గంజాయి కలిగిన ఇద్దరికీ 10 సంవత్సరాల జైలు శిక్ష ఇద్దరికీ చెరొక లక్ష రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఎన్. డిపిఎస్.స్పెషల్ జడ్జ్. )ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలం టౌన్ అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . మహేష్ 2020 సెప్టెంబర్ 15 న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా టాటా కంపెనీ మినీ గూడ్స్ వ్యాన్ అతివేగంగా వస్తుండగా ఆపి పరిశీలించగా 10 ప్లాస్టిక్ గంజాయి ప్యాకెట్లు 226.500 కిలోలు మొత్తం రూపాయలు విలువ రూ.33 లక్షల 97,250 కలిగినవి ,ఒడిస్సా రాష్ట్ర మల్కానగిరి జిల్లాకు చెందిన సుజిత్ గోల్డర్, మనోజిత్ రాయి లను అదుపులోకి తీసుకొని ఫిర్యాదు వారిపై చేయగా అప్పటి ఇన్స్పెక్టర్ టి స్వామి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో ముగ్గురు సాక్షులను విచారించారు. సుజిత్ గోల్డర్, మనోజిత్ రాయ్ పై నేరం రుజువు కాగా, ఇద్దరికీ పది సంవత్సరముల జైలు శిక్ష, ఇద్దరికీ ఒక లక్ష రూపాయల జరిమానా, జరిమానా చెల్లించనీ యెడల ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి. డి.లక్ష్మి నిర్వహించారు.





# మేమింతె,,,మాపనులంతె?!!

- జాతరపనుల్లో అడ్డగోలుమట్టి పోస్తె ఏమన్నట్టో,,
- అడిగెవాల్లు లేక పోవడమె నాణ్యతలేనిమట్టిపోసె,,
- రెడ్డిగుడెం గుట్టనుంచి తరలిం చె ఈమట్టితో,చెత్త,చెదారం, రాళ్లు ఉండె,
- లోపటపోసేదెకథా ఏమైతది,
- లక్షలాది నిధులు గుల్ల చేయడమె,,అనె ఆరోపనలు,,

**ఏటూరునాగారం క్రైం నవంబర్ 25 (డిడి 9 వార్త )**

మేమింతె,,,మా పనులంతె అనెవిధంగా జాతరపనులు చేసెకాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్నారు శివరాంసాగర్ చెరువు మత్తడి ఎదురుగా ఉన్నరోడ్డునుంచి ఊరిమూల మలుపుదాకచేసె కల్వర్లుల కందకాలు రోడ్డువెడల్పు పనులకు తరలించె మకట్టితెల్లగా రాళ్లు,చెత్త,చెదారం, కలిసిన మట్టినిపోస్తున్నారు. ఇదేమిటని మేడారం వచ్చిన భక్తులు రాజకీయ నాయకులు పాత్రికేయులు పనులుచేసె వద్ద ఉన్న గుమస్తాను అడిగితె పై విధంగా అన్నారు మేమింతె మాపనులంతె ఎవరేమిచేయలేరు, మాకు దొరికిన మట్టి అట్లా ఉందని అనడం విడ్డూరంగా ఉందంటున్నారు, ఇప్పటికి రోడ్డుపనుల్లో పోసెమట్టి మంచిదా కాదా అనేదే చూడకుండా ఉందంటున్నారు, ఇదేమిచోద్యమో అంటున్నారు, ఆదివారం చెట్లపోదల్లొగల నాసిరకం ఇసుకను పుక్యానికొస్తదని టిప్పర్లలో తరలించారు, గుట్టుచప్పుడు కాకుండా భహిర్గతంగా తరలించిన ఇసుకను ఓపత్రికలొ కథనం ప్రచురించబడింది, ఈక్రమంలొ మంగళవారం ఆ ఇసుకను తోడటం మానేసి జంపన్నవాగులొ ఇసుకను తోడుతున్నారు, జాతర పనులు ఏవిధంగా ఉన్నాయొ కూడక్వాలిటి అధికారులు చూడకపోవడం విడ్డూరంగా ఉంది, అంతెనా జాతరపనులన్నీ గట్టనె ఉంటాయిలె వాటినిపరలీంచడం ఎందుకు అనెదోరణిలొ వ్యవహరిస్తున్నారు అనెవిమర్సలు వస్తున్నాయి, ఇప్పటికైనా పనులకు ఉపయేగించె మట్టిగాని, ఇసుకగాని నాణ్యమైనది వాడితేనె పనులుమన్నికగా ఉంటాయి, అనికలెక్టర్ పదే పదె సమీక్షలొ ఆదేశాలిస్తున్నారు. కాని వాటినిభేఖాతర్ చేసి వ్యవహారం మారడం లేదంటున్నారు,



# వలస ఆదివాసీల పోడు భూములకు పట్టాలివ్వాలని ఐటీడీఏ ఎదుట ధర్నా

**భద్రాచలం, నవంబర్ 25 ( డిడి9 వార్త )**

వలస ఆదివాసీ లందరికీ పోడుమలకు పట్టాలు, కులదీవికరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం భద్రాచలం ఐటిడిఏ ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అలాగే రహదారుల సౌకర్యం కల్పించాలని విద్య మరియు వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య , ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాధన పల్లి సతీష్,ఎక్స్ జెడ్పిటిసి గుగ్గిళ్ళ లక్ష్మి, యువజన నాయకులు వజ్రా నరేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మడకం దేవా, మాడయ్య, అనిల్, రాంబాబు, కోవాసి లక్ష్మయ్య, కలమ బుజ్జయ్య, వంజం సోనా కుంజ భీమయ్య ,మేడ ఐత ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం జరిగింది.

# రోడ్లతో నరకం..

- శంఖుస్థాపన చేసి నాలుగు నెలలు జాడలేని రోడ్డు పనులు
- మారిపోతున్న ప్రభుత్వాలు ఏ మార్పులేని రహదారులు
- అభివృద్ధికి నోచుకోని ఏజెన్సీ అధికారుల నెగ్లిజెన్సీ
- అట్టహాసంగా శంఖుస్థాపన అభివృద్ధిపై మాత్రం లేదు ఆలోచన
- మూడు దశాబ్దాల కల నెరవేరేది ఎలా?
- ఘనంగా ప్రారంభోత్సవాలు రోడ్ల నిర్మాణాలకు దొరకని ముహూర్తాలు
- పథకాలన్నీ పధక రచనలో భాగమే ఆచరణలో కాదు
- 
- అభివృద్ధి పనులలో ఆటంకాలు గ్రామ ప్రగతికి అవరోధాలు
- 





చర్ల, నవంబర్ 25(డిడి 9 వార్త)

మూడు దశాబ్దాల నాటి కల జవ్వాది నారాయణ మూర్తి నాయుడు వీధి రోడ్డు (సాయిబాబా టెంపుల్ రోడ్డు) కల గానే మిగిలిపోతుంది తప్ప కల నిజమయ్యే క్షణం కల్ల గానే ఉండిపోయింది. ప్రభుత్వాలు మారిపోతున్నాయి పాలకులు మారిపోతున్నారు కానీ రోడ్ల స్థితి మాత్రం మారడం లేదు. టెండర్లు పూర్తయి రహదారి నిర్మాణానికి 1 కోటి 10 లక్షల రూపాయలు మంజూరు అయినా రోడ్డు నిర్మాణం మాత్రం అందని ద్రాక్ష లాగే మిగిలిపోయింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నూతన రోడ్డు నిర్మాణ పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. ఈ రహదారి దాదాపు 30 సంవత్సరాలకు ముందు నిర్మించారని ఇప్పటివరకు ఎవరు పట్టించుకున్న దాఖలాలే లేవని ప్రజలు ఆరోపించారు. గ్రామాల్లో రోడ్లన్నీ ప్రగతి బాట పడుతుంటే ఇది మాత్రం అధోగతి పాలవుతున్నదని, రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రోడ్లపై నీరు నిలిచి రోడ్లు మరింత దెబ్బతింటున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. సరైన రోడ్డు సౌకర్యాలు లేక ఎన్నో గ్రామాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఈ రోడ్ల దుస్థితిని చూసైనా నూతన రహదారులను నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి శరవేగంతో దూసుకుపోతుంటే ఏజెన్సీలో మాత్రం అభివృద్ధి కుంటుపడుతుందని దీనికి కారణం ఎవరు అధికారులా లేక పాలకులా అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శంకుస్థాపనలు చేయడం పై ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టెండర్లు పూర్తయి సంవత్సరం కావస్తున్న శంకుస్థాపనలు చేసి నాలుగు నెలలు గడుస్తున్న రోడ్లు వెయ్యాలన్న ధ్యాసే లేకుండా పోయిందని, ఇంకెన్ని రోజులు కాలం వెల్లబుచ్చుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గుత్తేదారుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు ఇచ్చిన తర్వాత కూడా రోడ్డు నిర్మాణం చేపట్టడంలో ఇంత జాప్యం చేయడం వెనుక ఏదో బలమైన కారణం ఉండొచ్చని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో గుత్తేదారుకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించడంలో గత ప్రభుత్వం విఫలమైందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి గుత్తేదారుకు రావలసిన పాత బకాయిలు సత్వరమే చెల్లించి వెంటనే నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పాత బకాయిలు చెల్లించలేని పక్షంలో మరో గుత్తేదారుకు రోడ్డు నిర్మాణ బాధ్యతలు అప్పగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మహిళ ఉన్నతికి 'ఇందిరా మహిళా శక్తి' అండ

- **భద్రాచలంలో రూ. 1.67 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ -- ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం, నవంబర్ 25 (డిడి 9 వార్త )**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి' కార్యక్రమంలో భాగంగా, 'ఇందిరా మహిళా శక్తి' ద్వారా నియోజకవర్గ స్థాయి వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం భద్రాచలంలో ఘనంగా జరిగింది. భద్రాచలం మండలం, గిరిజన అభ్యుదయ హాల్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (DRDA) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద మహిళల అభ్యున్నతికి అందిస్తున్న పథకాల గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వివరించారు. భద్రాచలం నియోజకవర్గంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా మొత్తం రూ. 1,67,63,938/ (కోటి అరవై ఏడు లక్షల అరవై మూడు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు) విలువైన రుణాల చెక్కులను ఆయన అందజేశారు.

భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు రూ. 1,51,00,000/

వెంకటాపురం, వాజేడు మండలాలకు రూ. 16,63,938/ అందజేశారు. ఈ సందర్భంగా, డ్వాక్రా మహిళలు తమ నియోజకవర్గానికి ఇంతటి లబ్ధి చేకూర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లుభట్టి విక్రమార్క , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మరియు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను స్థానికులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

- **భద్రాచలం ఏఎంసీ కాలనీలో లబ్ధిదారులకు నూతన గృహాలు అందజేత**

**భద్రాచలం, నవంబర్ 25 ( డిడి 9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. భీమన సాగర్, తేజశ్రీ దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తమ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి దంపతులకు గృహప్రవేశం చేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు, సాగర్ కుటుంబాన్ని ఆశీర్వదించారు. నూతన వస్త్రాలను సమర్పించి, అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భీమన సాగర్ కుటుంబ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో నవాబ్ మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి

- **ఐక్య కార్యాచరణ కమిటీ 'ధర్మ యుద్ధం'**



**భద్రాచలం, నవంబర్ 25 ( డిడి9 వార్త )**

చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే ప్రధాన డిమాండ్‌తో తెలంగాణ ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ దీర్ఘకాలిక 'ధర్మ యుద్ధం' కొనసాగిస్తామని చైర్మన్ పూనెం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

భద్రాచలంలోని హరిత టూరిజం హోటల్‌లో మంగళవారం నాడు జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై వివిధ ఆదివాసి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 49 సంవత్సరాలుగా లంబాడీలు అక్రమంగా రిజర్వేషన్లు అనుభవించడం వల్ల ఆదివాసీలకు చారిత్రక అన్యాయం జరుగుతోందని, సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలు కోల్పోతున్నామని వారు పేర్కొన్నారు. లంబాడీల కారణంగా ఆదివాసీల ఉనికి, సంస్కృతి, సంప్రదాయాలు ప్రశ్నార్థకం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన ప్రజాప్రతినిధులు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కాకపోతే వారిని ప్రశ్నించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యాచరణ కోసం పలు కీలక తీర్మానాలను ఆమోదించారు.

తెలంగాణ ఆదివాసి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రకటించిన ప్రధాన కార్యక్రమాలు

డిసెంబర్ 29, 2025: భద్రాచలం ఐటీడీఏ (ITDA) కేంద్రంగా వేలాది మందితో ఐటీడీఏ ముట్టడి.

జనవరి 4, 2026: ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో 'చలో మేడారం' కార్యక్రమం.

జనవరి 12, 2026: నల్లమల ఐటీడీఏ మన్ననూరు కేంద్రంగా 'చలో నల్లమాల ఐటీడీఏ ముట్టడి'.

జనవరి 19, 2026: ఉట్నూరు ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం.

ఫిబ్రవరి 5 నుండి మార్చి 10, 2026 మధ్య: రాష్ట్రవ్యాప్తంగా 'చలో జిల్లా కలెక్టరేట్ ముట్టడి' కార్యక్రమాలు.

ఫిబ్రవరి 9: మహబూబాబాద్ కలెక్టరేట్ ముట్టడి.

ఫిబ్రవరి 18: భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ముట్టడి.

ఫిబ్రవరి 23: ములుగు కలెక్టరేట్ ముట్టడి.

మార్చి 2: ఆదిలాబాద్ కలెక్టరేట్ ముట్టడి.

మార్చి 9: ఆసిఫాబాద్ కలెక్టరేట్ ముట్టడి.

జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాల అనంతరం 'చలో రాజ్ భవన్' నిర్వహిస్తామని నాయకులు ప్రకటించారు.

ఈ సమావేశంలో గుండు శరత్, పాయం సత్యనారాయణ, ఊకె రవి, కోర్స నరసింహమూర్తి, పూనెం రామచంద్రూ, వాసం రామకృష్ణ, పూనెం కృష్ణ, వాసం నాగరాజు, రమణాల లక్ష్మయ్య, ఇర్ప ప్రకాష్, కుంజ శ్రీను, పూనే వీరభద్రం, సోయం కామరాజు, ఈసాల సురేష్, పర్షిక సతీష్, కోర్స శ్రీను, ముర్రం వీరభద్రం, తెల్లం రమణయ్య, వర్స ప్రకాష్, తాటి సుధాకర్, చింత ఉపేందర్, ఈసాల రామచంద్రూ, సూర్ణపాక రాకేష్, దారం సాంబరాజు తదితర ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మడి కాయల దొంగ అంటే నిరంజన్ రెడ్డి ఎందుకు భుజాలు తడుము కుంటున్నారు?

- **-తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్**

**హైదరాబాద్,నవంబర్ 25,(డిడి9 వార్త):**

ప్రజలు చెప్పినవే మాట్లాడితే మీరెందుకు ఇంత తీవ్ర స్థాయిలో స్పందిస్తున్నారో అర్థం కావటం లేదని,గుమ్మడి కాయల దొంగ అంటే నిరంజన్ రెడ్డి ఎందుకు భుజాలు తడుము కుంటున్నారని మంగళవారం జాగృతి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్ ప్రశ్నించారు ప్రజల సమస్యలు తెలుసుకోవటానికే జాగృతి జనం బాట కార్యక్రమమే తప్ప ఎవరిపై వ్యక్తిగత విమర్శలు చేయాలన్న ఉద్దేశం జాగృతి కి లేదన్నారు వనపర్తి పర్యటనకు వెళ్లినప్పుడు వనపర్తి, పెబ్బేరు లో ప్రజల తమ బాధలను జాగృతి అధ్యక్షురాలు కవిత చెప్పారు అని వాళ్లు చెప్పిన అంశాలనే కవిత మీడియాతో ప్రస్తావించారు అని అన్నారు నిరంజన్ రెడ్డి పై కవిత మాట్లాడారో లేదో బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి ముందుకు వచ్చారు. కవిత గురించి ఆయన ఆరోపణలు చేస్తున్నారు అంటే బీజేపీ తో బీఆర్ఎస్ కు ఏం లోపాయికారీ ఒప్పందం ఉందో స్పష్టం చేయాలి అని ఘాటు విమర్శలు చేసారు జనం బాటలో మేము అన్ని పార్టీల నాయకుల గురించి మాట్లాడుతున్నాం. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేతల గురించి కూడా కచ్చితంగా స్పందించాల్సి వస్తుందే తప్ప పెబ్బేరు సంతలో చిరు వ్యాపారులు వచ్చి నిరంజన్ రెడ్డి అక్రమాలను కవితకి చెప్పారు.

**ఆయన దేవుడి మాన్యాలను**



**చెరబట్టారని వివరించారు.**

గత ప్రభుత్వం ఆయన ఆగడాలు కొనసాగించారు. ఈ ప్రభుత్వంలో కూడా అదే చేస్తున్నారని అన్నారు. దాని గురించి అడిగితే హుందాగా మాట్లాడాల్సింది పోయి ఎందుకు అగ్రెసివ్ అవుతున్నావ్ అని ప్రశ్నించారు నీళ్ల మంత్రి అని చెప్పుకునే నువ్వు ఏదుల రిజర్వాయర్ ఎందుకు పూర్తి చేయలేదు. జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా అడిషనల్ గా మీరు నీళ్లు ఇవ్వలేదు. మీ చెరువులు, కుంటల కబ్జాల గురించి మాట్లాడితే భయం, వణుకు పుడుతుందా?అని ధ్వజమెత్తారు సీలింగ్ యాక్ట్ ప్రకారం ఒక వ్యక్తి కి 50 ఎకరాలకు మించి ఉండకూడదు. మరి మీరు 80 ఎకరాలు ఎలా కొన్నారు. 166 ఎకరాల ప్రహరీ గోడ ఎలా కట్టారు? ఈ అంశాలపై ప్రజా దర్బార్ పెడదమా? ప్రజల్లోకి వెళ్లి చర్చిద్దామా? దమ్ముంటే ప్రజల్లోకి రావాలని నిరంజన్ రెడ్డిని, ఆయనను కాపాడుతున్న వారిని అడుగుతున్నాం అని అన్నారు సహకార శాఖ మాత్యులు గా ఉన్నప్పుడు కూడా మీరు అక్రమాలకు పాల్పడ్డారు. చిత్రపురి కాలనీ వ్యవహారంలో 3 వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారు.చిత్రపురి కాలనీ బాధితులంతా తమ గోడు చెప్పుకోవటానికి మా వద్దకు వస్తున్నారు. చిత్రపురి కాలనీ సంక్షేమ సంఘం వాళ్లు ఆరు పాయింట్లతో మీ అవినీతి, అక్రమాలను సీఎం కు లేఖ రాశారు. ఇవన్నీ తెలిసినప్పుడు మా నాయకత్వం కచ్చితంగా స్పందిస్తుందని ఏ తప్పు చేయకపోతే నిరంజన్ రెడ్డి ఆరోపణలకు సమాధానం చెప్పాలన్నారు వనపర్తిలోని మేళ్ల చెరువు లో నీళ్లు రావటం చెరువు శిఖం భూమిని ఆర్ వన్ జోన్ గా కన్వర్ట్ చేయించలేదా?ఎవరి కోసం మీరు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు?నిజంగా చెరువులో నీళ్లు నిలుపుదల లేకపోతే కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా దాన్ని మిని ట్యాంక్ బండ్ గా ఎందుకు మార్చలేదు?ఎంఎస్ ఎడ్యుకేషన్ ఇన్ స్టిట్యూట్ అధినేత నగేష్ చంద్ర 20 ఎకరాల భూమిని నీ అనుచరులు చెరబట్టారు.

**దీంతో ఆయన ఇప్పటికీ కోర్టుల చుట్టు తిరుగుతున్నారు**

చెరువులను, కుంటలను కబ్జా చేసిన నాయకులకు చూశాం. కానీ నిరంజన్ రెడ్డి నదినే కబ్జా చేసి మిగతా నాయకులకు ఆదర్శంగా ఉండాలనుకున్నట్టు ఉన్నారన్నారు అని నిరంజన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు

తెలంగాణ ప్రజలు కవితక్కను బతుకమ్మ అంటుంటే మీరు లిక్కర్ రాణి అంటారా

తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి మనోజ్ గౌడ్

తెలంగాణ ప్రజలు కవితక్కను బతుకమ్మ అంటుంటే మీరు లిక్కర్ రాణి అంటారా..? అని తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి మనోజ్ గౌడ్ ప్రశ్నించారు బంజారా బిడ్డలు కవిత గురించి మాట్లాడితే సమాధానం చెప్పలేక పోయా అంటున్నారు. బంజారా బిడ్డల 24 ఎకరాల భూమిని వేరే వాళ్లకు పట్టా చేసి ఇచ్చింది మీరు కాదా?ఏం ఆశించి మీరు ఆ పని చేశారో చెప్పాలని అన్నారు

కేసీఆర్ బంజారా బిడ్డలపై కేసులు కొట్టేసి వారికి ఉపాధి కల్పించిన విషయం ఎందుకు చెప్పలేకపోయారు. పార్టీ అధినేత కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోలేదా అని మాట్లాడారు.అంటే మీరు ఎవరి పక్షాన ఆ మాట మాట్లాడారు.

ఎవరి మెప్పు కోసం మాట్లాడారు. మీ వెనుక ఉండి నడిపిస్తున్నదెవరు?ఈ ఒక్క మాటతో మీరు హరీష్‌రావు మనిషి అని తెలిసిపోతోందని ప్రజలు చెప్పిన విషయాలనే కవిత మాట్లాడారు అన్నారు

దానికి మీరెందుకు భయపడుతున్నారు. ఎందుకు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఓ విద్యార్థిని మీ వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకోలేదా?అని ప్రశ్నించారు